
# అతని ఎన్నిక



కన్నడమూలం
త్రివేణి

అనువాదం :
శర్వాణి

ఆలీ తన దోసిలినిండా గింజలుతెచ్చి పోసాడు.

పెంకుల మీదకూర్చున్న పావురాలన్నీ, గాలికి ఎగిరి వచ్చిన తెలుపు, నీలం, బూడిదరంగుల పత్తి బంతుల్లాగ క్రిందికి ఎగిరివచ్చి, గింజలు ఏరితినటానికి మొదలెట్టాయి. వాటిరెక్కల విదిలింపునుండి వచ్చిన గాలికి మొహంపెట్టి, ఆలీ ఒక్క నిముషం అలాగే నుంచుని తరువాత తన సరుకుమీదికి దృష్టి పోనిచ్చాడు. అతని తీక్ష్ణమైన కళ్ళుగర్వంతో తన పావురాలను చూశాయి. వెంటనే తన తెల్లటి కను బొమ్మలను ముడివేసి, ఆలీ "అరె ధూత్ ఆ సన్నాసి బయటికి రాకుండా గూటిలోనే తపస్సు చేస్తుందో ఏమో !" అని గొణుక్కుంటూ తనే నిర్మించిన వెదురు గూటి దగ్గరకువెళ్ళి తీగల తలుపుతీసి ఒక చిన్న గూటిలోకి చేయిపోనిచ్చాడు. బూడిదరంగు పావుర మొకటి,మూలలోనక్కి,బిక్కు బిక్కుమంటూ చూస్తోంది. ఆలీ తన ఎముకలచేతిని గూటిలోకి పోనిచ్చి, భయంతో ముదురుకున్న పావురాన్ని బయ టికిలాగి "ఎందుకిలా ఉపోసంతో ప్రాణం తీసుకుం టావు" అంటూ సన్యాసిని మిగతా పక్షులవేపు విసిర

పోదు. అది టపటపా రెక్కలు కొట్టుకొంటూ, గుంపులో కలిసిపోయింది.

అలీ పిట్టల్లో, దాచిపెట్టిన వెదురు తీసుకొని చీలుస్తూ కూర్చున్నాడు.

ఆ వీధికంతా యమదూతలావున్న అలీని చూస్తే, చిన్నపిల్లలు భయంతో జడుసుకునేవారు. అలీ పేరు వింటే పెద్దవారు, "వాడో షైలాక్" అని మొహం తిప్పుకునేవారు. షైలాక్ అన్న బిరుదు అతడికి సరిగ్గా అతికినట్టుంది.

అతని రూపం వికారంగావుంది. చూసేవాళ్ళకి అసహ్యాన్ని పుట్టిస్తేది. అతను వీధిలో నడుస్తూంటే ఎముకల పెట్టెగల అస్థిపంజరం, నడచివస్తూన్నట్టే అనిపించేది. అతని దేహం, ఎముకలను

41 వ పేజీ చూడండి



ఆయన ప్రాణం తెప్పించగలవా ?" అంటూ సూటిగా శేఖర్—కళ్ళలోకి చూచాడు. శేఖర్ భయపడ్డాడు.

"భయపడ్తా వెందుకోయ్ శేఖర్! నీ కేం భయం లేదు. నీ కేం శిక్ష పడదు. పడేది నాకే. నీ కేం బాధ లేదు; నేనే బాధపడేది. జీవితాంతం వ్యధతో కుళ్ళి చావాల్సింది నేనే. కాస్త డబ్బు నా చేతికిచ్చి ఈ బాధ నంతా నీకు లేకుండా చేసుకున్నావ్. అదృష్ట వంతుడివి."

"శేఖర్ చేతుల్లో మొహం పెట్టుకుని ఏడ్చాడు. నా బాధమాత్రం నీ కేం తెలుసు. తండ్రిలాంటి వాణ్ణి చేతులారా చంపించాను. అనుక్షణం నా ఎదుట ఆయన కనపడ్తున్నాడు. ఇంతే; జీవితాంతం కన బడ్తూనే వుంటాడు. నన్నేడిపిస్తూనే వుంటాడు." అంటూ ఘోరున ఏడ్చాడు.

"ఆయన బాధ నీకు తెలియదు. నాకు తెలుసు. నేను చూచాను. దగ్గరికి వెళ్ళాను. నన్ను చూచి భయపడ్డాడు. ఆ క్షణాన నన్ను చూడలేదు ఆయన. నా కళ్ళను చూచాడు; తెలుసుకున్నాడు. నా కళ్ళు ఆయనకి చెప్పాయి; నేను హత్యచెయ్యబోతున్నానని. పాపం! ఆయన కళ్ళు .... 'నే నేం పాపం చేశాను? నన్ను ఎందుకు చంపుతావు' అని దీనంగా బతి మాలాయి. ఆ క్షణాన ఆయన కళ్ళు మాట్లాడిన భాష నాకు అర్థంకాలేదు. ఆయన చొక్కాను గుండెల మీద పట్టుకున్నాను. పాపం చిన్నవాణ్ణి నాకు దణ్ణం పెట్టాడు. ఎందుకువచ్చింది నాకు ఆ ముసలాడిమీద కోపం. ఆయనెవరో నే నెరగనే? మొదటి చూపులోనే లోకాన్నించి పంపించావే! ఎందుకు చేశాను ?" అంటూ ఏడుస్తున్నాడు. "ఇంకేం చెప్పకు. నేను విన్లేను. చస్తున్నవాణ్ణి ఇంకా ఎందుకు చంపుతావు ?"

"ఏడవకు శేఖర్! ఏడ్వవలసింది నేను ఒక్కణ్ణే. నువ్వు పూర్తిగా ఏమీ చూడలేదు. అప్పుడే వెళ్ళను. నువ్వు చేసిన పనికి శిక్ష విధించకుండా వెళ్తానా? జీవితాంతం నిన్ను ఏడ్పేట్టు చెయ్యకుండా వెళ్తానా? ఆయన చొక్కా పట్టుకున్నాను. ఎవరూ లేరు— ఆయన కళ్ళు ఎవరికోసమో వెతికాయి.... ఎవరికోస మనుకున్నావ్.... ఆయన అల్లుడు శేఖర్‌కోసం..తనని రక్షిస్తాడనుకున్నాడు.... తన కొడు కనుకున్నాడు..... తను పెంచి పెద్దవాణ్ణి చేసినందుకు తన ప్రాణం రక్షిస్తాడనుకొన్నాడు .... పాపం! హా ! ఆయన ప్రాణం తీయటానికి కారణం ఎవరో తెలిస్తేగా.... చెప్పాను.... నా తప్పులేదని ఆయనతో చెప్పాను.... దానికి కారణం నువ్వేనని చెప్పాను.... ఆయన ఆశ నిరాశ అయింది....నువ్వు రావని తెలుసుకున్నాడు.... వణికిపోయ్యాడు. 'శేఖర్! నే నేం పాపం చేశానోయ్!' అంటూ ఏడ్చాడు.... పాపం.... విడిచిపెడ్తా మను కున్నాను...అమ్మో! విడిచిపెడ్తే పోలీసులకు చెప్తాడు. ఇంకా ఆలోచించలేదు .... ఒకే వూపులో వెనక్కి నెట్టాను.... పాపం.... ఒరుగులాంటి మనిషి.... గాలిలో ఎగురుతూ ఎగురుతూ కిందపడ్డాడు.... పడ్తూ ఏమన్నాడో తెలుసా?"

"ఆపు.... ఇంకా నేను విన్లేను. నేను బతకను.... నేనూ వెళ్లిపోతాను" అంటూ శేఖర్ లేచాడు.

"ఆగు! వెళ్ళాల్సింది నువ్వు కాదు నేను; నిండు జీవితాన్ని నాశనం చేసింది నేను"

"నీ కెందుకు బాధ? ఆయన నీకేమీ అవడుగా! నువ్వెందుకు ఏడుస్తావ్? డబ్బు తీసుకుని వెళ్ళిపో!"

"నిజానికి నా కేమీ అవడు. కాని ఆయనా మాన వుడే. బాంధవ్యంలోనే ప్రేమలుంటాయా ? మానవుడికీ, మానవుడికీ మధ్య ఎప్పుడూ వుంటుంది ప్రేమ; రక్త బాంధవ్యంలో కాదు."

"నువ్వు ముందు ఇక్కణ్ణుంచి వెళ్ళిపో. లేక పోతే నేను తల బద్దలు కొట్టుకుని చస్తాను."

"నువ్వుకాదు; చావాల్సింది నేను. నేను కాదు నా చెయ్యి....ఈ చెయ్యి చేసింది ఈ పని....నా కీ ఒక్కచెయ్యే వుంచింది ఈ పని చెయ్యటానికే కాబోలు. దీని గతి చూడు ఏమవుతుందో ?" అంటూ ఏడుస్తూనే దుఃఖంలో చేతిని కిటికీ అద్దాలకేసి బాదాడు. అద్దాలన్నీ ఒకటి.. రెండూ.. మూడు.. అన్నీ పగిలిపోయ్యాయి. చేతివెంట రక్తం ధారగా కారింది.

రక్తం చూసేసరికి శేఖర్ గుండె ఝల్లుమంది; ఏడ్చాడు.

"కాస్త రక్తం చూట్టానికే ఇలా అయిపోయావ్, నేను చూచింది నువ్వు చూడగలవా ?" అంటూ నవ్వాడు.

"నన్నింకా ఏడిపించకు. నీ కాళ్ళు పట్టుకుం టాను. ఇంటినిండా రక్తం పడింది. పోలీసులు వస్తే, అన్నీ బయటపడ్తాయి... అప్పుడు మనల్ని.. ఏం చేస్తారో ?"

"ఏం చేస్తారు? చచ్చినవాళ్ళని ఇంకేం చెయ్య గలరు? 'హత్యల్లో అనుభవంలేని అమాయకులని' జాలి తలుస్తారు. మన చేతుల్లో మన ప్రాణాలు తీసుకునే శ్రమ తప్పిస్తారు" అంటూ బయల్దేరాడు.

"డబ్బు తీసుకెళ్ళు. సరోజ నీకోసం ఎదురు చూస్తూ ఉంటుంది. నీచేత వ్యాపారం చెయ్యించ టానికి డబ్బిస్తానని చెప్పాను."

"మంచి వ్యాపారం చెయ్యించావ్. సరోజ ఇప్పుడు నాకోసం ఎదురు చూడదు. ఒకప్పుడు నేను మానవుణ్ణి, ఆమె హృదయంలో స్థానం లభించింది. అది పోగొట్టుకున్నాను. ఆమె—ముఖం చూడలేను. హంతకుడిగా ఆమెను జీవితాంతం మోసం చెయ్యలేను. నేను వెళ్ళేది వేరే చోటు. ఎవర్నయితే చేతులారా చంపానో, ఆయన కాళ్ళ మీదే పడి క్షమాపణ చెప్పుకుంటా. ఆయన తప్ప ఇంకెవరూ క్షమించలేరు." అంటూ గబగబా బయ టికి వెళ్ళిపోయాడు శేఖర్. ఏడుపుకు అంతులేదు. ఇంటినిండా రక్తం .... పోలీసుల్లో చెప్తాడేమో? ఆవేశంలో అతను; .... గబగబా బాత్‌రూంలోంచి బకెట్‌నిండా నీళ్ళు తెచ్చాడు. తడిగుడ్డతో నేల మీద కూచుని ఇల్లు తుడుస్తున్నాడు; ఏడు స్తున్నాడు. అరగంట నుంచి నీళ్ళ పంపు శబ్దం వింటూ, నీళ్ళని పక్కగది—తలుపు తీసి చూస్తున్న రమ ..... "పోలీసులు మాత్రం ఈయనకే శిక్ష విధించగలరు" అనుకుంటూ, భర్తకు సాయం చేస్తోంది ఇల్లు తుడవటంలో. ఇద్దరూ ఏడుస్తూ, తడిగుడ్డల్తో రక్తం—మరకలు తుడుస్తున్నారు. ★

---

వదులుగా ఆమర్చినట్టుండి, దానిమీద నల్లని చర్మంతో కప్పబడినట్టుండేది. ముఖంలో ఎత్తికనిపించేది ముక్కు. ఒంటె కంఠంలాగ పొడుగ్గా సన్నగావున్న కంఠం, ముక్కుకిందనున్న బోసి నోరు, ముక్కు రెండుపక్కల్లో గుంతల్లానున్న కళ్ళు బోడిగా నున్నతల, దానికి విరుద్ధంగా చెంపలమీదుగా దిగివచ్చి కోసుగానున్న గడ్డం నుండి రొమ్ముదాకా పెరిగిన తెల్లటి గడ్డం. అతన్ని చూసినవారందరూ "వీడికి గడ్డం ఇంత ఏపుగా పెరిగిందికాని, తలపైన ఒక్క వెండ్రుకైనా వాలేదేం ?" అనుకునేవారు. అతన్ని చూసినవారందరికి అస్థిపంజరంలా ఉన్న దేహమూ, మాదిలానున్న ముక్కూ, చాలా అసహ్యాన్ని కలిగించేవి. అతని ముక్కు ఎంత పెద్దగా అనిపించేదంటే, కృశ మైనదేహం, ఆ ముక్కుకు, అతుక్కుందేమో


## అతని ఎన్నిక


17 వ పేజీ తరువాయి

అనిపించేది. పొడుగాటి కర్రకు తొడిగినట్టున్న మురికి పైజామాలోని చిరుగులకు లెక్కలేదు. చిరిగిపోయిన లాల్చీకి బొత్తములన్నా లేకపోవటంతో చేతులు పైకెత్తినప్పుడల్లా రెక్కల్లా కనబడేవి.

పరిచయమున్నవాళ్ళకి అలీ మరింత క్రూరంగా కనబడేవాడు. అతని రాతిగుండె, క్రూరస్వభావం, కరకుమాటలు, అందరిని భయపడేటట్టు చేసేవి.

కాని అతని రాతిగుండెలో నుండికూడ ఒక్కొక్క సారి ప్రేమ వాత్సల్యాలు తొంగిచూసేవి. అలీకి తన పావురాలంటే ఎనలేని ప్రీతి. అక్కరతో పావు రాలను చేతిలో వుంచుకొని పసిపిల్లలను ముద్దు చేసినట్టు ముద్దుచేసేవాడు. ఒక్కొక్క పావురానికి కూడా దానిరంగు, స్వభావాలకు తగ్గట్టు పేరు పెట్టాడు. తన దగ్గరున్న వందపావురాల్లో ఏ ఒక్కటి అక్కడ లేకపోయినా, అతను ఇట్టే కనుక్కునేవాడు. అప్పుడు ఆ పావురం పేరుతో గట్టిగా కేకవేసి ఈల వేసేవాడు. ఆ ఈలవిని, పావురం ఎక్కడున్నాసరే, ఎగిరివచ్చి అతని తలమీద వాలేది. ఒక్కసారి, అప్పు డప్పుడు తప్పించుకుపోతూన్న పావురాన్ని తిరిగి తెచ్చుకోవడానికి అలీ నానా అగచాట్లూ పడ్డాడు. అప్పుడు దానితోడు పావురాలని ఎగరవేసి, వాటి మూలంగా అది మళ్ళీ తన దగ్గరకే వచ్చేట్టు






చేసుకున్నాడు. తన్ను ఇలా విడిపిస్తున్న ఆ చెల్లవక్షి మీద కోపంతో అది బాగానే దొప్పిపట్టుకొని

“సుబ్బరీ, నీకు బుద్ధిచెప్తానుండు. నాకే మోసం చేయ చూసికే సూస్తావా ?” అని చీకటి గుహలా వున్న గదిలో గాలిరానీకి కిటికీకూడామూసేసి, పక్కింటి ఏయ్యిన్ దగ్గరనుండి, పిల్లినితెచ్చి లోపల వదిలి తలుపు మూసుకున్నాడు. చేసిన గొప్పకార్యం పట్టుకొని సంగీతాన్ని వింటున్న సంగీతప్రియుడిలా నుంచున్నాడు.

చీకటిలో దిక్కుతోచక పిల్లి వాసనపట్టిన పావురం టపటపా రెక్కలుకొట్టుకుంటూ రెండు ఎముపాలు అక్కడే ఎగిరింది.

రెక్కలు కొట్టుకోవే శబ్దంవిని అలీ సంతోషంతో గడ్డం నిమురుకున్నాడు. శబ్దం పూర్తిగా నిల్చి పోయాక తలుపుతీసి లోపలికి వెళ్ళాడు. పిల్లి నాలికతో మూతి తుడుచుకుంటూ బయటికి పారిపోయింది. అలీ కిటికీ తలుపుతీసి, నేలమీద పడివున్న నిర్జీవ పక్షిని చేతిలోకి తీసుకున్నాడు. కొబ్బరనీరు త్రాగి పారవేసిన ఖాళీ కొబ్బరి బోండంలాగ, పిల్లి పావురంగొంతు కొరికి రక్తమంతా పీల్చి దేహాన్ని వదిలిపెట్టింది.

పావురాన్నిలా చూస్తూనే అలీ కోపమంతా ఒక్కసారిగా దిగజారిపోయింది. చచ్చిన పావురాన్ని హృదయానికి హత్తుకొని

“మేరెజాన్, అన్యాయంగా చచ్చావే! చెప్పినట్లు వినివుంటే ఇలా జరిగేదా ?” అని ఏడ్చాడు. దాని దేహాన్ని పాతిపెట్టాడు, దానిమీద నిమ్మమొక్క నాటాడు.

మిగతా పావురాలుకూడా అతని కోప ఫలితాన్ని అప్పుడప్పుడూ అనుభవిస్తూనే వుండేవి. పావురాల మీద ఆశతో వచ్చేపిల్లిని అలీ పట్టుకొని, రెండు కాళ్ళూ విరగగొట్టి పంపించాడు. అలీతోబాటు లోపలికివచ్చి పావురాన్ని పట్టుకోబోయిన కుక్కను, చేతిలోని కర్రతో బుర్రపగలగొట్టి, పావురాన్ని కాపాడాడు.

అలీ తిరిగి పావురాలవైపు చూశాడు. అవి గింజల్ని తినేసి, మళ్ళీ పెంకులమీద కూర్చొని, రెక్కలు విప్పి వేసుకుంటున్నాయి.

అలీ పిల్లిని వెదుకబడ్డంతో, బుట్ట అల్లుతూ ఏదో పదం గొణుక్కుంటున్నాడు.

అకస్మాత్తుగా, “బాబాయ్” అన్న పిలుగొంతు అతి దగ్గరలోనే వినిపించేసరికి, ఆశ్చర్యంతో తలెత్తి చూశాడు, అలీ.

ఎదురుగా పదేళ్ళ అబ్బాయి కూర్చున్నాడు. అతని అందమైన మోహంలో దైన్యం, కాంతి, తృప్తి, తాండవిస్తున్నాయి. అతని ఉంగరాల వెంట్రుకలు మాసి లేక, దుమ్ముసమూహం ఎంగక, చుట్టుచుట్టుకొని, అబ్బాయి మొహానికి యోగిలోని కళ తెచ్చిపెట్టాయి. చినిగినలాగూ, చాలా పెద్దచొక్కాలో అతని ఆకృతి, చాలా చిన్నగా కనిపిస్తోంది. అతని మెరిసేకళ్ళు పెంకులమీద కూర్చున్న పావురాలను ఆశతో చూస్తున్నాయి.

అబ్బాయిని చూసి అలీ హృదయం మెత్తబడినా, తన స్వభావానికి తగ్గట్టు

“ఏమిట్రా, పావురాన్ని కొట్టేద్దామనేనా ? పిల్లిలావచ్చి కూచున్నావు. కాళ్ళు విరగగొట్టేస్తే ఏమనుకున్నావో !” అన్నాడు.

అబ్బాయి కంగారుగా "లేదు బాబాయి ఒక్క పావురాన్ని కొందామనివచ్చా" అన్నాడు.

"మీ తాత ఏవిట్రా పావురాళ్ళి పెంచింది. ఊరికే ఇస్తాననుకొన్నావా ?"

"లేదు బాబాయ్, డబ్బుతెచ్చాను."

"ఊఁ రాగానే ఆ మాట చెప్పలేకపోయావ్. ఉలీ చప్పుడూ లేకుండావచ్చి కూచుంటే పావురం కొట్టేద్దామని వచ్చావేమో అనుకున్నా."

ఆలీ కంఠంలోని మార్పుతో, కొంచెం ధైర్యం వచ్చిందా కుర్రాడికి, దైన్యంగా.

"నేను తలుపు తోసుకొని వచ్చినప్పుడు, నువ్వు పదం పాడుకంటూ బుట్ట అల్లుకొంటున్నావు. అందుకే నువ్వు చూశ్శేదు" అన్నాడు.

ఆలీ దర్పంతో "చాలు చాల్లే గొడవ, ఇప్పుడు పావురాలనన్నిటినీ కిందికి పిలుస్తా. ఏది కావాలో ఏరుకో" అన్నాడు.

కుర్రాడికళ్ళు ఆనందంతో మెరిశాయి. ఉత్సాహంగా "అట్టాగే" అన్నాడు.

కుర్రాడి ఉత్సాహం ఆలీ గమనించాడు. కుర్రాడు ఉలాకీగా ఉన్నాడు. పరవాలేదు అనుకుంటూ లోనికి వెళ్ళి ఇంకో దోసెడు గింజలుతెచ్చి, క్రిందచల్లి

"ఆవ్, ఆవ్" అన్నాడు.

పావురాలన్నీ ఎగిరివచ్చి గింజలు తింటున్నాయి. ఆలీ ఒక్కనిముషం పావురాల గుంపును గమనించి,

"నవ్వాబ్ రానేలేదేం !" అని వెంటనే పక్కనున్న గూటిలోకి చెయ్యిపోనిచ్చి, ఆ పావురాన్ని లాగి గింజల వేపు విసిరాడు.

కుర్రాడు గడ్డానికి చెయ్యి ఆనించి, శ్రద్ధగా పావురాలను గమనిస్తున్నాడు. ఆలీ కుర్రాడితో,

"ఇప్పుడు కిందికి విసిరానే, దానిపేరు 'నవ్వాబ్' అని పెట్టాను. దానికి తినటానికి గింజలు అని యేమీ పద్దు. అదిగో అక్కడ నీలంరంగు పావురముంది చూశావూ, అదే అన్నిపావురాలను దూరంగా తోసేసి, ఐకామరువిలా గింజలు తింటూంటే, దానికి 'జమీందార్' అని పేరెట్టాను. ఆ తెల్లపావురం లేదూ, పాల మురుగులారంగు, నెమిల్లా రెక్కలు విచ్చుకొని, గర్వంతో తిరుగుతూంది చూడు, దానిపేరు 'రాణి'. ఇహ చిప్పడి ముహం తెల్లపావురానికి 'లక్కా', నీలము తెలుపు చుక్కలు చుక్కలుగా మన్నాయే, దాన్ని 'మంచ' అని పిలుస్తాను. ఇదుందే, అన్ని ఆడపావురాలతోను పరాచికాలాడుతుంది దీనిపేరు 'నవాబ్'. ఊదారంగు పావురం జంటపావురం మొన్నే చచ్చిపోయింది కాని అది వేరే ఏ పావురాన్ని దగ్గరకు రానీయదు. దానిపేరు 'ఇల్లాలు'. ఆ తెల్లపావురం అన్నిటితోను దెబ్బలాటే! దానికి 'గయ్యాళి' అని పేరు. ఆ లేతనీలం పావురం లేదూ, ఇది ఏ పావురమైనా సరే, మచ్చిక చేసుకొంటుంది దీన్ని 'లంజ' అంటాను."

తను చెబుతున్నది పదేళ్ళకుర్రాడి కన్నదే మరచిపోతున్నాడు, ఆలీ. కుర్రాడూ, అతను చెప్పేది విని పించుకుంటున్నట్టు లేదు ఒళ్ళంతా కళ్ళుచేసుకొని పావురాలని కళ్ళతోనే, దగ్గరికి లాక్కుంటున్నట్టున్నాడు అక్కడున్న వందపావురాల్లోనూ, తనను ఆకర్షించిన పావురం పేరు తెలుసుకోవాలనిపించింది అతనికి.

వేలుపెట్టి చూపిస్తూ "ఆ పావురానికి ఏం పేరు పెట్టావు బాబాయ్" అన్నాడు.

"ఏది ?"

"అదే, రెండు తెల్లపావురాల వెనుక, బూడిద రంగు పావురం పక్కలో....."

ఆలీ ఉత్సాహంతో "అదా, దానికి, 'కుంటి' అని పేరు పెట్టాను. నేనే ఎప్పుడో కోపమొచ్చినప్పుడు, గాని కాలు విరగగొట్టాను మళ్ళీ మందు వేయించినా, కాలుసరిపోలా"

కుర్రాడు జాలితో "ఛా ! నువ్వాలా చేయటం బాగుండలా బాబాయ్" అన్నాడు. కుర్రాడి కంఠంలో నిలచిన నీరు చూచి, ఆలీ అప్రతిభుడయ్యాడు. కాని వెంటనే తేరుకుని, వ్యాపారి తన సరుకును పొగడుకొనే ధోరణిలో.

"నువు 'రాణి' తీసేసుకో. చూడటానికి ఎంత బావుందో చూడు. నడకలో ఏంశోభ, ఏం అందం, దానిముందు నెమిలి, హంసకూడ పనికిరావు. నక్షత్రంలాగ మెరుస్తూంది అది తీసేసుకో ఏం ?" అన్నాడు.

కుర్రాడు తల అడ్డంగా తిప్పాడు.

"అదక్కరలేదా ?" తన దగ్గరున్నవాటిలో అత్యుత్తమమైనదాన్ని, గిరాకీ తిరస్కరించినందువల్ల, ఆలీ అభిమానం దెబ్బతింది.

"ఊహూఁ" కుర్రాడి ధ్వనిలో నిర్ధారం ధ్వనించింది.

ఆలీ చెప్పిన ఏ పావురాన్ని కుర్రాడు ఒప్పుకోలా ఆలీకి కోపమొచ్చింది. "తమాషా చూడటానికి వచ్చావా ? నీ కింకేం పనిలేదూ ? ఏది తీసుకుంటావో నోరువిడచి చెప్పవేం ?" అన్నాడు.

అన్ని పావురాలనుండి దూరంగాపోయి, గింజలు వెతుకుతున్న 'కుంటి'వేపు చూపించి

"అది కావాలి, బాబు" అన్నాడు కుర్రాడు.

ఆలీ తిరస్కారంతో గట్టిగానవ్వి, "అదా, అది కుంటిరా, మొద్దూ" అన్నాడు.

"ఏం పరవాలేదు, బాబాయ్"

"పోరా, పోరా, ఎదవా, అసలే మీ ఇంట్లోవాళ్ళు ఈ పాయేబు చిన్నకుర్రాడినిచేసి అవిటి పావురం అమ్మాడని అన్నంటారు."

"అనర్లే, బాబాయ్."

"అది పిల్లినోటికి చిక్కి, నువ్వు ఫిర్యాదు చేస్తే నే నొప్పుకోను" ఆలీ హెచ్చరించాడు.

"పిల్లిచేతికి నేను చిక్కనీయనుగా, బాబాయ్" ఎంతో ఆత్మవిశ్వాసంతో అన్నాడు, ఆ కుర్రాడు

"సరిగ్మ" అంటూ ఆలీ ఆ అవిటి పావురాన్ని తెచ్చి కుర్రాడిచేతికిచ్చాడు ప్రసాదాన్ని పుచ్చుకునే భక్తునిలాగా, రెండూ చేతులతో పావురాన్ని అందుకొని, తన హృదయానికి హత్తుకొని, ఒంగి దానిమెడ మీద ముద్దెట్టుకున్నాడు.

"నాకీ పావురమే బాగుంది" అన్నాడు

"నీ మొహం. రాణీ తీసుకోరా అని చిలక్కి చెప్పినట్టు చెప్పాను. నీవెందుకు వింటావ్ పధవ నేషాలు, నువ్వూ" అని గొణిగాడు ఆలీ

"దీని కళ్ళుచూడు బాబాయ్ లేత సింధూరంగులో ఎంత బావున్నాయో ! పావురాలకు మనలా [illegible] రెప్పలుండవా ? అది ఎలానిద్రపోతుంది ? [illegible] తుంది, బాబాయ్ ?"


# శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, వెడిపోయిన భార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను రూ. 2 ఎం.ఒ. చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సం॥రం జాతకం రూ 2 పూర్తి పేరు, జాబు వ్రాసినటైము తెలిపినచాలును

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.





స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర





కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)




ఒక ముఖ్యవార్త - నవీన తయారీ
పిక్ నిక్ పాకెట్ రేడియో
ధర సగానికి తగ్గింపబడినది.

జపాను పాకెట్ రేడియో. సిగరెట్ కేసుకంటే చిన్నది. తేలికైనది. స్థానికంగా ప్రపంచంలో ప్రతిస్టేషనూ వినవచ్చును. ఇతర రేడియోల కంటే తక్కువఖర్చుతో సులభముగా ఉంచుకొనుటకనువైనది. అందమైనది. లైసెన్సుతో పాటు ఉపయోగమునకు సిద్ధముగా పంపబడును 3 సం. గ్యారంటీ. రిపేరు ఉచితం. ధర రు 27/- స్పెషల్ నెం LR77 ధర రు. 32/- డీలక్సు రకం నెం GM 156 ధర రు 45 50. వి. పి. పి. చార్జీలు రు. 3-50 అదనం తోలు కేసు ధర రు 5-50 ఇంగ్లీషులో వ్రాయవలెను



MADRAS TRADERS. (30AR)
Post Box 1578, DELHI-6.




ఉచితము ఉచితము

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్ 6 షాట్ రిపీటెడ్ డయల్ దొంగలు, క్రూర మృగములు మొ॥ అన్నిటికి రక్షణ. పిక్‌నిక్, యాత్ర, డ్రామాలలో ఉపయోగించవచ్చును. పెద్ద ధ్వనితో, ప్రకాశవంతమైన కాంతినిగలిగించి భయం కల్పించును. పిస్టలుతో 200 షాట్లు ఉచితము. ధర నెం. 555 రు. 6/- నెం. 666 రు. 8/- నెం. 777 రు. 11/- పోస్టేజి రు. 2/- అదనం. మేలురకం తోలుకేసు, బెల్టుతోసహా రు. 5 అదనపు షాట్లు 100 కి రు. 3/- ప్రత్యేక కానుక: ప్రతి పిస్టలుతో ఒక 50 షాట్ పిస్టలు, 50 షాట్లతో ఉచితముగా పంపబడును.





GARRICKS (INDIA) P.F, 2., Mamubhanja, Aligarh



# పామొలీవ్ లవెండర్

## హుందాగాను...అందముగాను...
## వుండు మనోహరమగు సువాసన!




ఇవి యిప్పుడు మీకు పామొలీవ్ టాల్కులో లభించును. కొంచెము పామొలీవ్ లవెండర్ మీ చర్మము మీద చల్లుకొన్నచో, ఉత్తేజపరచే సువాసన మీ చుట్టూ వెదజల్లును. పామొలీవ్‌ను వాడి ఎల్లప్పుడూ తాజాగాను, ఆహ్లాదముగాను వుండండి.

**పామొలీవ్ డీలక్స్-17 విదేశీ సువాసనలుగల మిశ్రమము!**

IPT. G. 4. TEL.


## అతని ఎన్నిక

అలీ పావురం తలమీద ఊఫ్‌మని ఊది, వెంట్రుకల కిందనున్న చెవి చూపెట్టినప్పుడు, ఆ కుర్రాడి ఆనందానికి పారమేలేదు

"కాని, అది అవిటిదిరా"

"పరవాలేదు, బాబాయ్. నాకిదేచాలు. కాని నేను దీనికి వేరే పేరెడుతాను. "కుంటి" బాగాలేదు."

కుర్రాడి ఉత్సాహం చూసి, అలీ అడిగాడు. "ఏం పేరు పెడతావ్ ?"

"నేను దీన్ని 'రాణి' అనిపిలుస్తా." కుర్రాడు గర్వంతో చెప్పాడు. అలీ పరిహాసంగా గట్టిగా నవ్వి,

"హా.... హో.... అవిటిది 'రాణి' అట. సరేయ్, నిన్ను రాజా అన్నట్టుంది కదరా?" అన్నాడు.

కుర్రాడు అవమానంచెందినట్టు, కాస్సేపు తలవంచుకొని కూర్చొని, మళ్ళీఅన్నాడు :

"నాకిదే 'రాణి'. నేను దీనితోనే ఆడుకుంటా. ఎప్పుడూ నాదగ్గరే వుంచుకుంటా, నాకు అమ్మ ఇచ్చే వేరుశనగ కాయలంతా, నా 'రాణి'కే తినిపిస్తా. నేనెప్పుడు తోడుగా ఉంటే అది పిల్లి చేతికి దొరకనే దొరకదు."

"నువ్వు బడికెళ్ళవా ?"

" ఊఁహూ"

"నువ్వు నీతోటి కుర్రాళ్ళతో ఆడుకునేటప్పుడు ఏం చేస్తావ్ ?"

"నాతో ఆడుకునే కుర్రాళ్ళెవళ్ళూ లేరు. వున్నా, నేను ఆడుకోడానికి వెళ్ళను. వాళ్ళు నన్ను చేర్చుకోరు. అందరూ కలిసి నన్ను కిందపడేస్తారు. అందుకే అమ్మ నన్ను ఆటకు పంపదు. నేనూ వెళ్ళను."

"సరేలే, డబ్బివ్వు"

కుర్రాడు సంకోచంతో జేబులోకి చెయ్యి పోనిచ్చి పావలా కాసు తీసి, అలీ కివ్వబోయాడు. అలీ కళ్ళు కోపంతో పెద్దవయ్యాయి.

"ఏరా, ఒక పావలాకి పావురమా ? ఆకుకూర బేరమనుకున్నావేమిటి ? రూపాయకు తక్కువ లేదు. అవిటిదికనుక కొంత తగ్గించుకో, అంతే"

"నా దగ్గరున్నదింతే బాబాయ్."

"పద, పదా, పావలాకు పావురంకాదు, దాని ఈక కూడా రాదు."

కుర్రాడు రెండుక్షణాలు, పావురాన్ని చూస్తూ ఉండిపోయాడు. తరువాత.

"సరే, తీసుకో" అన్నాడు.

కుర్రాడి మొహం, ఆ ధ్వని, అలీలో జాలికలిగించాయి.

"ఊఁ.... పోనీ వుంచుకో. పావలానే ఇవ్వు. ఈరోజెక్కడో పక్కతొక్క తొక్కివచ్చినట్టున్నావు."

కుర్రాడిమొహం ఆనందంతో వికసించింది. పావలాకాసు అలీచేతిలోపెట్టి, ఎడమచేతిలో పావురాన్ని గట్టిగా పట్టుకొని, కుడిచేయి క్రింద ఆనించి లేచి నుంచొని, తనకింద వుంచుకొన్న వూతకర్రను కుడికాలితో పైకి ఎగరేసి, కుడిచేతితో అందుకొని, ఎడమచంక కిందపెట్టుకొని,

"ఇక వెడతాను బాబాయ్" అన్నాడు

"అరే, అల్లా!" అన్న ఉద్గారం అతని నోటినుండి వెలువడింది. ★